



## దేశరాజకీయాల్లో
# బీఆర్ఎస్‌దే భవిష్యత్తు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ ప్రతినిధి

సీఎం కేసీఆర్ నిర్ణయంతో స్థాపించిన భారత్ రాష్ట్ర సమితి దేశ రాజకీయాల్లో విజయం సాధిస్తుందనీ, బీఆర్ఎస్‌దే భవిష్యత్తు అని ఎమ్మెల్సీ తాత మధుసూదన్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పై పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా స్పందన వస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు యావత్ దేశ ప్రజలకు అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మహత్తరమైన నిర్ణయంతో భారత్ రాష్ట్ర సమితి స్థాపించడం పట్ల సాధారణమైన ప్రజలు సైతం గర్వంగా ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఇదే నమ్మకం తెలంగాణ ప్రజలకు కలిగిందని, మళ్లీ అదే నమ్మకంతో భారత్ రాష్ట్ర సమితి ఏర్పాటుతో రానున్న రోజుల్లో దేశవ్యాప్తవంగా పెనుమార్పులు చోటు చేసుకో బోతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు యావత్ దేశ ప్రజలు కోరుకుంటూ వారి బలమైన ఆకాంక్షను వ్యక్తపరుస్తున్నారు. ఇన్నేళ్ల భారత దేశ పరిపాలనలో తీరని నీళ్ల గోసకి కేసీఆరే పరిష్కామార్గం కాబోతున్నారు. స్వతంత్ర భరతవాణిలో పేదింటి పిల్లల ఉన్నత చదువుకు ప్రభుత్వం అందించిన సహాయ సహకారాలు నామమాత్రంగానే మిగిలాయని తెలంగాణలో మాదిరిగా రెసిడెన్షి పాఠశాలలు యావత్ దేశంలో అందుబాటులోకి వస్తే ఎలా ఉంటుందో భవిష్యత్తు కోరుకుంటుంది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి మదిలో నుండి పుట్టిన ప్రతి సంక్షేమ పథకం దేశ ప్రజలకు చేరాలని భారత వాణి ఆకాంక్షిస్తున్న ఆకాంక్ష భారత్ రాష్ట్ర సమితి ఏర్పాటుతో వస్తున్న స్పందన దేశ సార్వభౌమత్వాన్ని దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న వ్యక్తులను కలవర పరుస్తుందన్నారు. యావత్ దేశ ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తే నిజమైన రామరాజ్యం వస్తుంది. పేరుకే రామరాజ్యం అనే మాటలతో కొందరు నాయకులు కొన్ని పార్టీలు మన దేశ ప్రజలను మోసం చేస్తూ వచ్చారు. వారి బూటకపు మాటలు విని దేశ విచ్ఛిన్నంలో శత్రువులు ఎవరో తెలియని పోరాటాన్ని కొనసాగించాము.

ప్రశాంతత మతసామరస్యం అభివృద్ధికి మూల స్తంభంగా తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా కెసిఆర్ గారు ఒక రోల్ మోడల్ గా అందించిన ప్రతి సంక్షేమ పాలన మాత్రమే రామరాజ్యాన్ని తలపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు యావత్ దేశ ప్రజలకు చేర వేసేందుకు బీఆర్ఎస్ పార్టీని రూపమొందించారని అన్నారు. ప్రతి భారతీయుడు కంకణ బద్ధుడై ఆదరించి నిజమైన రామరాజ్యం స్థాపించుకునేందుకు దేశంలోని అన్ని మతాలు ముక్తకంఠంగా కోరుకుంటూ సంఘ విద్రోహశక్తులకు జాతీయస్థాయిలో భూస్థాపితం చేయడం చూడబోతామన్నారు. జాతీయస్థాయిలో రానున్న రోజుల్లో కేసీఆర్ ప్రతి ఆలోచన రూపం దాల్చుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన విజయం సాధించగలిగిందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎం ఎల్ సి, రైతు బంధు సమితి చైర్మన్ పల్లా రాజేశ్వర రెడ్డి, ఎంఎల్‌సి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధుసూధన్, సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, విప్, ఎమ్మెల్యే పినపాక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రెగా కాంతా రావు తమ అభినందనలు తెలిపారు.

## న్యూఢిల్లీ కేంద్ర కార్యాలయంలో
# సీఎం కేసీఆర్ బిజీ బిజీ

న్యూ ఢిల్లీ, కెరటం న్యూస్ ప్రతినిధి



పార్టీ ఎంపీలు, నాయకులతో న్యూఢిల్లీలోని బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయాన్ని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ గారు శుక్రవారం మధ్యాహ్నం సందర్శించారు. ఆఫీస్ లోని తన ఛాంబర్ లో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు, పలు రాష్ట్రాల రైతు సంఘాల నేతలు, ప్రముఖులతో పార్టీ కార్యాచరణపై చర్చించారు. అనంతరం కార్యాలయ మొదటి, రెండో అంతస్థుల్లో, ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాల్ ను, పలువురికి కేటాయించిన చాంబర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. అనంతరం తనను కలిసేందుకు అక్కడికి చేరుకున్న పార్టీ నేతలు, కార్యకర్తలు అభిమానులకు అభివాదం చేస్తూ, పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు జై భారత్ ... జై కేసీఆర్ ... జై బి.ఆర్.ఎస్ ... అంటూ నినదించారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ పార్టీ నేతలు కె. కేశవరావు, నామ నాగేశ్వరరావుతో పాటు పలువురు ఎంపీ లు, తదితరులు పాల్గొన్నారు .

## శ్రీచైతన్య టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో
# జోనల్ స్పోర్ట్స్ మీట్



ఖమ్మం కార్పొరేషన్, కెరటం న్యూస్

శ్రీ చైతన్య స్కూల్ టెక్నో కరికులం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం నందు ఏర్పాటుచేసిన జోనల్ స్పోర్ట్స్ మీట్ 2022 - 2023 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ గారు, విశిష్ట అతిథులుగా ఖమ్మం ట్రాఫిక్ సీఐ అంజలి గారు, రిటైర్డ్ ఇంటెలిజెన్స్ బాలకృష్ణ గార్లు హాజరై జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరించి వందనం సమర్పించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పరేడ్ ను వీక్షించి పిల్లలందరికీ అభినందనలు తెలియజేసి తదుపరి ఆట పోటీ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అధిపతి శ్రీధర్ మరియు డైరెక్టర్లు, మేనేజ్మెంట్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.




## తొట్టి భార్గవ్‌కు
# కన్నీటి నివాళులు



ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని 4 వ డివిజన్ కి చెందిన తొట్టి భార్గవ్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మంత్రి గారి పి.ఏ చిరుమామిళ్ల రవి కిరణ్ గార్లు వారి నివాసానికి వెళ్లి మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, నాయకులు బీసీ సెల్ అధ్యక్షులు మేకల సుగుణ రావు, ప్రభాకర్,తొట్టి కొమరయ్య, ప్రసాద్,ఫ్రాన్సిస్, బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం



ఖమ్మం కార్పొరేషన్, కెరటం న్యూస్

చింతకాని మండలం పరిధిలో వందనం గ్రామంలో నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ 600 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భక్తులు అందరికీ అయ్యప్ప ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుణ్ణి కోరినట్టు తెలిపారు.